



# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి శుక్రవారం 26-01-2024 సంపుటి : 06 సంచిక : 137 పేజీలు : 8 వెల : రూ 3-00

# భీమిలి నుంచి వైసిపి ఎన్నికల ప్రచారం

**27న ప్రచార సభకు భారీగా ఏర్పాట్లు**
**ఎన్నికల ప్రచార శంఖం పూరించనున్న జగన్**

విశాఖపట్టణం,జనవరి25: కీలకమైన ఎన్నికల ప్రచారానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుడుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారాన్ని దుమ్మురేపేలా పక్కా వ్యూహంతో ముందుకు సాగుతోంది. ఈ క్రమంలోనే ఈ నెల 27 శనివారం నుంచి ప్రచార పర్వానికి నాందిపలకనున్నారు. తూర్పున ఉన్న విశాఖపట్నంలోని భీమిలి నియోకవర్గం నుంచి ఎన్నికల ప్రచార శంఖం పూరించనుంది. దీనికి సంబంధించి ఏర్పాట్లు సైతం ముమ్మరంగా సాగుతున్నాయి. సిఎం జగన్ పాల్గొనే సభ కావడంతో ఏర్పాట్లు భారీగా చేస్తున్నారు. వచ్చే ఎన్నికలను అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలకంగా భవిస్తున్న విషయం తెలిసిందే. రెండోసారి వరుసగా విజయం దక్కించుకుని అధికారంలోకి రావడం ద్వారా రికార్డు సృష్టించాలనే లక్ష్యంతో ముందు కు సాగుతోంది. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో ఎదురయ్యే భారీ పోటీని ముందుగానే అంచనా వేసిన.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం.. దానిని దీటుగా ఎదుర్కొనేందుకు అస్త్ర శస్త్రాలతో ఇప్పటికే సిద్ధమైం ది. ప్రధానంగా ఈ 56 మాసాల తమ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమం, ఇతర పథకాలు, నాడు నేడు, జగనన్న ఇళ్లు.. ఇలా ఇతర కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లనుంది. అదేసమయంలో గత ప్రభుత్వానికి.. తమ ప్రభుత్వానికి మధ్య తేడా చూడాలంటూ.. ప్రజలకు ఆయా విషయాలపైనా పోలికలు చూపించే ప్రయత్నం కూడా చేయనుంది. మొత్తంగా..అధికారవైఎస్సార్ సీపీ.. ఎన్నికల సంగ్రామంలోకి దాదాపు దిగిపోయినట్టే కనిపిస్తోంది. మొత్తం ఉత్తరాంధ్ర జిల్లాల్లో 34 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. వీటిలో గత 2019లోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది. అయితే.. ఇప్పుడు రానున్న ఎన్నికల్లో మరిన్ని స్థానాల్లోనూ విజయం




దక్కించుకునేందుకు పక్కా ఎ÷-లాన్‌తో ముందుకు సాగాలని నిర్ణయించుకుంది. ఉద్దానంలో ఏర్పాటు చేసిన కిడ్నీ పరిశోధన కేంద్రం సహా.. కిడ్నీ రోగులకు అందిస్తున్న పింఛన్లు, వెనుక బడిన జిల్లాగా ఉన్న శ్రీకాకుళంలో చేపట్టిన అభివృద్ధి, మత్స్యకారుల కుటుంబాలకు చేస్తున్న మేలు.. ఇతర ప్రాజెక్టుల నిర్మాణం.. పోర్టుల ఏర్పాటు వంటి అంశాలను ప్రచార వస్తువులుగా మార్చుకోనుంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర రీజియన్ పరిధిలోని నాయకులు, ప్రజాప్రతినిధులను రానున్న ఎన్నికలకు సమాయత్తం చేసేలా ఈ నెల 27న భీమిలిలో నిర్వహిస్తున్న సభకు పార్టీ అధిక ప్రాధాన్యం ఇస్తోంది. భీమిలి నియోజక వర్గంలోని సంగివలసలో ఈ సభను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సభకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొననున్నారు. వచ్చే ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు పోవాలనే అంశంపై ప్రజాప్రతినిధులకు ఆయన దిశానిర్దేశర చేయనున్నారు. తద్వారా.. ఎన్నికల శంఖారావానికి శ్రీకారం చుట్టనున్నారు.

మరో రెండు మాసాల్లోనే ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీనికి సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఒకవైపు ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో ఓటర్ల తుదిజాబితాను కూడా విడుదల చేసింది. అదే సమయంలో పోలింగ్‌బూత్‌లు, భద్రత, అధికారుల బదిలీలు..తదితర కీలక అంశాలపైనా దృష్టి పెట్టింది. ఈ పరిణామాలతో వచ్చే ఫిబ్రవరిలో ఏ రోజైనా.. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకున్న రాజకీయ పార్టీలు ప్రచారం దిశగా అడుగులు వేస్తున్నాయి. ఈ క్రమంలో ఇతర పార్టీలకన్నా.. అధికార పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్‌ఒక అడుగు ముందే ఉంది. ఇప్పటికే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులకు సంబంధించిన కసరత్తును ముమ్మరం చేసింది. దాదాపు 60 నియోజకవర్గాల్లో ఇంచార్జ్‌లను కూడా నియమించింది. మిగిలిన నియోజకవర్గాలపైనాదృష్టి పెట్టింది.




# సార్వత్రిక ఎన్నికల కోసం బీజేపీ కొత్త నినాదం..

**'మోడీని మళ్లీ గెలిపించుకుందాం' అంటూ జనాల్లోకి..**



అయోధ్య రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ కోసం ఉపవాస దీక్ష పాటించారు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ. పూర్తిగా ఆధ్యాత్మిక యాత్రలో మునిగిపోయారు. అయోధ్యలో బాల రామక్ విగ్రహ ప్రతిష్ఠ పూర్తి కావడంతో 2024 సార్వత్రిక ఎన్నికలపై దృష్టి సారించారు మోడీ.పశ్చిమ యూపీ నుంచి ఆయన గురువారం (జనవరి 25) ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. బులంద్‌షహర్‌లో బీజేపీ నిర్వహించ తలపెట్టిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ పాల్గొననున్నారు. మరోవైపు 2024 లోక్‌సభ ఎన్నికల కోసం బీజేపీ సరికొత్త క్యాంపెయిన్‌ను ప్రారంభించింది. ఓనీటతి ఐనీ (మోడీని మళ్లీ గెలిపించుకుందాం)' పేరుతో ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ఒక స్పెషల్ వీడియోను రిలీజ్ చేసింది బీజేపీ. దాదాపు 2 నిమిషాల 12 సెకన్ల నిడివి గల ఈ వీడియోలో, ప్రధాని మోదీ ప్రభుత్వం సాధించిన ప్రధాన విజయాలను హైలైట్ చేశారు. అలాగే వివిధ రంగాల్లో భారత్ సాధించిన ప్రగతని కళ్లకు కట్టినట్లు చూపించారు. ' మేము చేసేది నిజం.. కలలు కాదు. అందుకే మోడీని మళ్లీ ఎన్నుకుంటారు' అంటూ సాగే ఈ వీడియోలో, ఉజ్వల, డీబీటీ, ప్రతి ఇంటికి కుళాయి నీరు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, మెట్రో స్టేషన్లు, ఖేలో ఇండియా, డిజిటల్ అండ్ యూపీఐ పేమెంట్స్, స్వయం ఉపాధి రంగాలు, బాలికల విద్య, చంద్రయాన్3, ఇస్రో విజయాలు, వివిధ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలు, ఒప్పందాలు, బ్లాక్ మనీ కట్టడి, ఆత్మనిర్భర్ భారత్, యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు, జాతీయ రహదారుల నిర్మాణం.. ఇలా గత పదేళ్ల బీజేపీ ప్రభుత్వంలో భారత్ సాధించిన అభివృద్ధిని చూపించారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

## నిందలు వేసే ముందు షర్మిల ఆలోచించుకోవాలి: వైవీ సుబ్బారెడ్డి

విశాఖపట్నం: మాపై నిందలు వేసే ముందు షర్మిల ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జ్ వైవీ సుబ్బారెడ్డి. అలాగే, చంద్రబాబు తన స్వార్థ ప్రయోజనాల కోసం కుటుంబాల మధ్య చిచ్చు పెడతారని సీరియస్ కామెంట్స్ చేశారు.కాగా, వైవీ సుబ్బారెడ్డి గురువారం మీడియాతో మాట్లాడుతూ.. మాకు ఏ పార్టీతో పొత్తు ఉండదు. ఒంటరిగానే పోటీ చేస్తాం. చంద్రబాబులా బీజేపీతో లాలూచీ పడాల్సిన అవసరం లేదు. రాష్ట్రాన్ని విభజించిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు క్షమించరు. రాష్ట్రానికి కాంగ్రెస్ చేసిన ద్రోహాన్ని ప్రజలు మర్చిపోరు. ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి కాంగ్రెస్ మోసం చేసింది. ప్రత్యేక హోదా రాకపోవడానికి కాంగ్రెస్ పార్టీనే ప్రధాన కారణం.అమరావతి పేరుతో చంద్రబాబు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారు. విశాఖ రాజధాని కాకుండగా కేసులు వేసింది

## ఓటు హక్కు సద్వినియోగం చేసుకొని సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోండి

**జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 25–ఓటు హక్కును చక్కగా సద్వినియోగం చేసుకొని సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్యలు జ్యోతి వెలిగించి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని సమర్థవంతమైన నాయకుడిని ఎంపిక చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఈసారి ఎన్నికల్లో 84 శాతం ఓట్లు పోలయ్యే లక్ష్యాన్ని కలెక్టర్ నిర్దేశించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఓటింగ్ ప్రక్రియకు జిల్లా యంత్రాంగం అన్ని పటిష్ట చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో ఈఆర్ఓ అనురాధ, నియోజకవర్గాల స్పెషల్ అధికారులు, కమిటీల నోడల్ అధికారులు, డిఈఓ సుధాకర్ రెడ్డి, కళాశాల, పాఠశాలల విద్యార్థినివిద్యార్థులు,సీనియర్‌సిటిజన్స్, ప్రజలు పాల్గొన్నారు.

# కుటుంబాన్ని చీల్చిందే జగన్నన్నే

**అందుకు సాక్ష్యం నేనూ..అమ్మ విజయలక్ష్మి**
**వైఎస్ విధానాలకు పాతరేసిన జగన్**
**ఒక్క సక్షేమ పథకం కూడా అమలు కావడం లేదు**
**నిరుద్యోగులను పట్టించుకోవడం లేదు..ఉద్యోగాల భర్తీ లేదు**
**పోలవరం కట్టకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారు**
**బిజెపి గుప్పిట్లో పావుగా మారిన జగన్**
**కాకినాడలో ఘాటు విమర్శలు చేసిన పిసిసి చీఫ్ షర్మిల**

కాకినాడ, జనవరి25: రాష్ట్రాన్ని,తన కుటుంబాన్ని చీల్చింది కాంగ్రెస్ అంటూ... జగన్ అన్న పెద్ద పెద్ద మాటలు మాట్లాడారని చెల్లి షర్మిల ఎద్దేవా చేశారు. వైఎస్ కుటుంబం చీలింది అంటే చేతులారా చేసుకున్నది జగన్ అన్న గారే అంటూ చెప్పుకొచ్చారు. దీనికి సాక్ష్యం దేవుడు, దీనికి సాక్ష్యం నా తల్లి వైఎస్సార్ భార్య విజయమ్మ అని వివరించారు. యావత్ కుటుంబం దీనికి సాక్ష్యంగా ఉన్నరని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి ఈ మేరకు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టాక వైఎస్ షర్మిల తన మార్క్ చూపిస్తున్నారు. సొంత అన్న అని కూడా చూడకుండా సీఎం జగన్‌ను ఏకిపారేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్, వైసీపీ ప్రభుత్వ పాలనపై పలు విమర్శలు గుప్పిస్తున్నారు. సీఎం జగన్‌పై ఏపీసీసీ చీఫ్ చేస్తున్న ఆరోపణలు, విమర్శలు రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారాయి. తాజాగా అన్న జగన్‌రెడ్డిపై షర్మిల రెడ్డి మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ.. రాష్ట్రాన్ని, తన కుటుంబాన్ని చీల్చిందని పెద్ద పెద్ద మాటలు



మాట్లాడారు జగన్ అన్న. దేవుడే గుణపాఠం చెప్తారట. నిజానికి ఆంధ్ర రాష్ట్రం ఇలా అభివృద్ధి లేకుండా దయనీయ స్థితిలో ఉంది అంటే కారణం జగన్ అన్నే. ఇవాళ వైఎస్సార్ కుటుంబం చీలింది అంటే అది చేతులారా చేసుకున్నది జగన్ అన్నే. దీనికి సాక్ష్యం దేవుడు... దీనికి సాక్ష్యం నా తల్లి, వైఎస్సార్ భార్య విజయమ్మ. దీనికి సాక్ష్యం నా యావత్ కుటుంబం. జగన్ మోహన్ రెడ్డి పార్టీ ఇబ్బందిలో ఉంటే.. 18 మంది రాజీనామాలు చేసి జగన్ అన్న వైపు నిలబడితే.... అధికారంలో వచ్చాకా మంత్రులను చేస్తా అన్నారు. ఇవాళ వాళ్ళలో ఎంత మంది మంత్రులుగా ఉన్నారు? వాళ్ళు రాజీనామాలు చేస్తే అమ్మ, (మిగతా 2లో )

# ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ

**:జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి**

–విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 25–14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం బొమ్మల సత్రం బ్రిడ్జ్ టీ జంక్షన్ ప్రాంతంలో జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ కే రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి. అనంతరం ఓటు హక్కు వినియోగంపై చైతన్య అవగాహనా ర్యాలీని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ జెండా ఊపి ప్రారంభించారు. అలాగే రామలింగారెడ్డి డిగ్రీ కాలేజ్ దగ్గర నుండి జిల్లా ఎస్పీ కే రఘువీర్ రెడ్డి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నుండి జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డిలు ఓటర్ల చైతన్య అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో





కళాశాల, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరి చేత ఓటరుగా నమోదు అవుతామని ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పి వెంకట రాముడు, జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, డీఈఓ సుధాకర్ రెడ్డి, నంద్యాల నియోజకవర్గ ఈఆర్వో అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

శుక్రవారం 26-01-2024

## ఉక్రేయిన్ యుద్ధానికి రెండేళ్లు

సైనికచర్య పేరుతో ఉక్రెయిన్‌పై రష్యా ప్రారంభించిన యుద్ధానికి నెలలో రెండేళ్లు పూర్తి కానుంది. అమెరికా సహా పాశ్చాత్య దేశాలు ? రష్యా మధ్య ఉన్న ఆధిపత్య పోరు ఉక్రెయిన్‌ను యుద్ధక్షేత్రంగా మార్చింది. నిత్యం బాంబుల మోతతో ఈ ప్రాంతం దద్దరిల్లుతున్నది. వేలాది మంది సైనికులు యుద్ధంలో ప్రాణాలు విడుస్తున్నారు. ఎందరో అమాయకులు, చిన్నారులు సైతం బాంబు దాడులకు బలయ్యారు. రూ.కోట్లు ఆయుధాల రూపంలో కాలిపోతున్నాయి. భవనాలు శిథిలాలుగా మారుతున్నాయి. వీధులు తుపాకీ చప్పుళ్లతో, సైనిక కవాతుతో మార్మోగుతున్నాయి. బంకర్లు ప్రజలతో నిండిపోతున్నాయి. ఏడాదిగా యుద్ధం మిగిల్చిన నష్టం అంతాఇంతా కాదు. కేవలం ఉక్రెయిన్, రష్యాపై మాత్రమే కాదు ప్రపంచమంతటిపై ఈ యుద్ధ ప్రభావం ఏదో రూపంలో పడింది.ఓ వైపు రష్యాబి ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతున్నది. మరో వైపు ఆ రెండు దేశాల సరిహద్దుల్లో దారుణం చోటుచేసుకుంది. ఈ రెండు దేశాల సరిహద్దుల్లో రష్యా దేశానికి చెందిన ఒక విమానం కుప్ప కూలింది. ఈ ప్రమాదంలో 65 మంది ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలు దుర్మరణం చెందారు. దీంతో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో కలకలం చెలరేగింది. యుద్ధం నేపథ్యంలో రష్యా సైనిక దళాలు ఉక్రెయిన్ దేశానికి చెందిన సైనికులను సజీవంగా పట్టుకున్నాయి. వారిని యుద్ధ ఖైదీలుగా తమ దేశంలోని జైల్లో బంధించాయి. కారణాలు తెలియదు గాని రష్యా ఆ యుద్ధ ఖైదీలను ప్రత్యేక విమానంలో నిర్మానుష్య ప్రాంతానికి తరలిస్తోంది. యుద్ధ ఖైదీలు, ఆరుగురు రష్యా సైనిక సిబ్బంది, మరో ముగ్గురు వ్యక్తులతో కలిసి రష్యా సైనిక విమానం రన్ వే నుంచి బయలుదేరి వెళ్ళింది. ఉక్రెయిన్ సమీపంలోని బెల్గో రోడ్ ప్రాంతంలో కుప్పకూలింది. బుధవారం జరిగిన ఈ ఘటనలో 65 మంది దుర్మరణం చెందారు.బుధవారం ఉదయం 11 గంటల సమయంలో ఈ విమానం కుప్పకూలింది. దీంతో అందులో ఉన్న 65 మంది మంటల్లో కాలిపోయారు. విమానంలో ఉన్న ఇంధనం ట్యాంకులు పేలిపోవడంతో భారీగా మంటలు చెలరేగాయని రష్యా రక్షణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ ప్రమాదానికి కారణాలు ఇంతవరకు తెలియ రాలేదు. అయితే రష్యా తమ దేశానికి చెందిన వారిని అక్రమంగా పట్టుకొని ఇలా కావాలనే చంపిందని.. దానికి ప్రమాదం జరిగిందని చెబుతోందని ఉక్రెయిన్ రక్షణ శాఖ ఆరోపిస్తోంది. రష్యా రక్షణ శాఖకు సంబంధించిన విమానం కూలిపోవడం అనుమానాలకు తావిస్తోందని అంటోంది. మరోవైపు ఈ ప్రమాదానికి సంబంధించి రష్యా ఇంతవరకు ఎటువంటి ప్రకటన చేయలేదు.. ఈ ప్రమాదంలో ఎవరైనా బతికి బట్ట కట్టారా? అనే ప్రశ్నకు రష్యా రక్షణశాఖ వద్ద సమాధానం లేదు. ఈ ఘటన కు కారణాలు అన్వేషిస్తున్నామని రక్షణ శాఖ అధికారులు చెబుతున్నారు. అంతేకాదు ప్రత్యేక సైనిక మిషన్ విమానం కూలిన ప్రాంతానికి బయలుదేరిందని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది.ఉక్రెయిన్ తో యుద్ధం మొదలైనప్పటి నుంచి రష్యా దళాలు సరిహద్దుల్లో మాటు వేసి ఉన్నాయి. అంతేకాదు ఉక్రెయిన్ దేశంలోనే పలు నగరాలను ఆక్రమించాయి. అయితే ఇప్పటివరకు జరిగిన యుద్ధంలో రష్యా విజయం సాధించకపోయినప్పటికీ.. ఉక్రెయిన్ ఆర్థిక మూలాలపై తీవ్రంగా దెబ్బ కొట్టింది. నీటి ప్రాజెక్టులను నాశనం చేసింది. విద్యుత్ ప్రాజెక్టులను పేల్చివేసింది. పలు నగరాలలో కీలక కట్టడా లను కూల్చివేసింది. అయినప్పటికీ రష్యాకు ఉక్రెయిన్ వెన్ను చూపించలేదు. ఉక్రెయిన్ దేశానికి అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు అండదండలు అందిస్తుండడంతో యుద్ధం ఇంకా రావణకాష్టం లాగా రగులుతూనే ఉంది.అయితే ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలను తరలిస్తుండగా విమానం ప్రమాదం జరగడం.. వారంతా చనిపోవడంతో ఇదంతా రష్యాకు ఇష్టం లేకనే ఇలా ప్లాన్ చేసి చంపేసిందా? అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఎందుకంటే తన ప్రత్యర్థులను అప్పగించడం కంటే చంపడానికే రష్యా మొగ్గు చూపుతుంది.అయితే.. తాజాగా ఈ అంశంపై నాటో చీఫ్ జెన్స్ స్టోల్టెన్‌బర్గ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఈ యుద్ధం ఇప్పుడప్పుడే ఆగదని, ఇది సుదీర్ఘకాలం కొనసాగుతుందని కుండబద్దలు కొట్టాడు. ప్రపంచ దేశాల్లోనూ ఇదే అభిప్రాయం నెలకొందని ఆయన పేర్కొన్నాడు. ఉక్రెయిన్ దూకుడు పెంచి రష్యాపై ప్రతిదాడులు మొదలుపెట్టడం వల్ల.. ఈ యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగే అవకాశం ఉందన్నారు. జర్మనీకి చెందిన ఓ మీడియా గ్రూప్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో స్టోల్టెన్‌బర్గ్ మాట్లాడుతూ.. "చాలా యుద్ధాలు మొదలైనప్పుడు, ఊహించిన దానికంటే ఎక్కువ కాలం కొనసాగుతాయి. కాబట్టి.. ఉక్రెయిన్‌లో సుదీర్ఘ యుద్ధానికి మనల్ని మనం సిద్ధం చేసుకోవాలి" అని తెలిపారు.ఉక్రెయిన్‌లో వీలైనంత త్వరగా శాంతి స్థాపించబడాలని తాను కోరుకుంటున్నానని స్టో?ల్టెన్‌బర్గ్ అభిప్రాయపడ్డారు. అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీ, ఉక్రేనియన్లు తమ పోరాటం ఆపేస్తే.. అప్పుడు వారి దేశం తుడిచిపెట్టుకుపోతుందన్న విషయాన్ని మనం గుర్తుంచుకోవాలని అన్నారు. అయితే.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తమ బలగాల్ని వెనక్కు రప్పిస్తే.. యుద్ధం సద్దుమణుగుతుందని పేర్కొన్నారు. ఇక ఉక్రెయిన్ నాటో సభ్యత్వం గురించి మాట్లాడుతూ.. తప్పకుండా ఆ దేశం నాటోలో ఉంటుందనడంలో సందేహం లేదన్నారు. యుద్ధం ముగిసిన తర్వాత ఉక్రెయిన్‌కు భద్రతా హామీలు అవసరమని.. లేకపోతే చరిత్ర పునరావృతమవుతుందని స్టోల్టెన్‌బర్గ్ హెచ్చరించారు.

## పాత పెన్షన్ సాధనకు జనవరి 28న రాజమండ్రిలో జరిగే సభను జయప్రదం చేయండి. - యుటిఎఫ్



కరపత్రాలను విడుదల చేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు..

విభారె న్యూస్ జనవరి 25 ఎమ్మిగనూరు..జనవరి 25 రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ ఈనెల 28న రాజమండ్రిలో జరిగే సభకు ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని యుటిఎఫ్ రాష్ట్రకౌన్సిల్ సభ్యులు జె. ఎల్లప్ప పిలుపునిచ్చారు . గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విరామ సమయంలో కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామన్న ప్రభుత్వం ప్రస్తుతం నాలుగేళ్ల తర్వాత జిపిఎస్ అని మరో కొత్త పెన్షన్ విధానాన్ని మన ముందుకు తెచ్చింది గత ప్రభుత్వం ప్రతిపాదించిన 50% పెన్షన్ కి అదనంగా డీఏ కలిపి ఇస్తామంది. ఎవరి అభిప్రాయాలతో నిమిత్తం లేకుండానే చట్టం కూడా చేసేసింది ఈ చట్టాన్ని పరిశీలిస్తే సిపిఎస్ విధానాన్ని కొనసాగిస్తూనే 50% కు తగ్గిన పెన్షన్ మొత్తాన్ని టాప్-ఆప్ రూపంలో చెల్లిస్తారు పేరులో గ్యారెంటెడ్ పెన్షన్ విధానం అని పేర్కొన్న ఈ కొత్త విధానానికి గ్యారెంటీ ఎంతవరకు అనేది సందేహమే ఉద్యోగులు కోరుకునేది ఎటువంటి కాంట్రిబ్యూషన్ లేకుండా ప్రతి పి ఆర్ సి లో ఎంతో కొంత పెరుగులతో పాటు డిఏ, గ్రాట్యూటీ, కమ్యూటేషన్ ఉండే పాత పెన్షన్ విధానం. 35 సంవత్సరాల పాటు సుదీర్ఘకాలం పనిచేసిన ప్రభుత్వ ఉద్యోగికి అతని రిటైర్మెంట్ తర్వాత జీవన భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాల దేనిని సుప్రీంకోర్టు చెప్పింది ఈ నేపథ్యంలో పాత పెన్షన్ సాధనకై రాజమండ్రిలో జరిగే సభలో ఉద్యోగ ఉపాధ్యాయుల కోరికలు అన్ని రాజకీయ పార్టీల ముందుంచి స్పష్టమైన హామీలతో పాటు వారి మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేద్దాం మనకు ఎవరు స్పష్టమైన హామీ ఇస్తారో వారికి మన మద్దతు అంటూ ఓట్ ఫర్ ఓపిఎస్ నినాదం ముందుకు తెద్దామని పేర్కొన్నారు కనుక 28న జరిగే సభకు ఉద్యోగ ఉపాధ్యాయులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరు ఈ ఈకార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పరమేష్ మద్దయ్య,నరసన్న, ఈరన్న,ధర్మన్న,సత్యన్న,రామకృష్ణ,సూర్యనారాయణ శెట్టి, కోటేశ్వర ఆచారి,కేశవయ్య, యం.ఉమాదేవి, లక్ష్మి కళ,విజయలక్ష్మి, వాణీ పరిమల, హనుమంతరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## కుటుంబాన్ని చీల్చిందే జగన్నన్నే

(మొదటి పేజీ తరువాయి....)

నేను వాళ్ళ కోసం తిరిగాం. వాళ్ళ గెలుపు కోసం పాటు పడ్డాం. వాళ్ళను గెలిపించాం. వైసీపీ కష్టాల్లో ఉందని నన్ను పాదయాత్ర చేయమన్నారు. నా ఇంటిని, పిల్లలకు పక్కన పెట్టి... ఎండనక, వాననక రోడ్ల మీదనే ఉన్న. ఆ తర్వాత సమైక్య యాత్ర కోసం అడిగితే ప్రజల బాగు కోసమే కాదా అని ఆ యాత్ర కూడా చేశా. తెలంగాణలో కూడా ఓదార్పు యాత్ర చేశా. ఎప్పుడు అడిగితే అప్పుడు మాట కూడా మాట్లాడకుండా అండగా నిలబడ్డా. ఎందుకు అని అడగకుండా, స్వలాభం చూడకుండా, నిస్వార్థంగా ఏది అడిగితే అది చేశా. గత ఎన్నికల్లో బై బై బాబు అంటూ ఊరూరా తిరిగా. దేశంలోనే మోస్ట్ సక్సెస్ ఫుల్ క్యాంపెయిన్ చేశా. మిమ్మల్ని గెలిపించా. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ఆ తర్వాత జగన్ మోహన్ రెడ్డి వేరే మనిషిగా మారిపోయాడు. నాకు వ్యక్తిగతంగా అన్యాయం చేసినా కూడా పర్వాలేదు అనుకున్నాను. మంచి ముఖ్యమంత్రి అయితే చాలు.. వైఎస్సార్ పేరు, ఆశయాలను నిలబెడితే చాలు అనుకున్న. ఈ ఐదేళ్లలో ముఖ్యమంత్రితో సహా అందరూ బీజేపీకి బానిసలుగా మారారు. బీజేపీకి ఒక్క ఎమ్మెల్యే లేదు, ఎంపీ లేదు. అయినా ఏపీలో బీజేపీ రాజ్యం ఏలుతుంది. జగన్ ఆయన పార్టీని, రాష్ట్రాన్ని బీజేపీ దగ్గర తాకట్టు పెట్టాడు. ప్రత్యేక హోదా అడగకుండా బానిస అయ్యారు. 5 ఏళ్లలో ఒక్కరోజు కూడా హోదా అడగలేదు. రాష్ట్రంలో ఇప్పుడు హోదా అన్న అంశమే లేదని అంటూ తనదైన శైలిలో జగన్‌పై షర్మిల విరుచుకుపడ్డారు. పోలవరం ప్రాజెక్ట్ వైఎస్సార్ డ్రీమ్ ప్రాజెక్ట్. అంతకు ముందు ఏ ప్రభుత్వాలు చేయని సాహసం వైఎస్సార్ చేశారు. వైఎస్సార్ 2004 లో ముఖ్యమంత్రిగా అయిన 6 నెలల్లో ప్రాజెక్ట్ పనులు మొదలు పెట్టారు. వైఎస్సార్ హయాంలో రూ.4500 కోట్లు ఖర్చు పెట్టి కాలువలు తవ్వించారు. 8 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, 12 లక్షల ఎకరాల పాత ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యం. వైఎస్సార్ మరణించిన తర్వాత...టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు పోలవరం ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యం చేశాయి. కాంగ్రెస్ పార్టీ పోలవరం ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇచ్చింది. బాబు అధికారంలో వచ్చాక అంచనా వ్యయం రూ.30 వేల కోట్లకు పెంచాడే తప్ప ఉపయోగం లేకుండా పోయిందని అన్నారు. వైఎస్సార్ పనితీరు మీలో కన్పిస్తే మీరు వైఎస్సార్ వారసులు అవుతారు. జగన్ ప్రభుత్వంలో వ్యవసాయం దండుగ. వైఎస్సార్ హయాంలో వ్యవసాయం ఒక పండుగ. వైఎస్సార్ పథకాలు ఒక్కటి కూడా అమలు కావడం లేదు. ఇది రైతు రాజ్యం కాదు.. వైఎస్సార్ సుపరిపాలన అంతకన్నా కాదు. ఉద్యోగాలు లేవు.. నోటిఫికేషన్‌లు ఇవ్వరు. 30 వేల టీచర్ ఉద్యోగ పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా నోటిఫికేషన్ లేదు. వైఎస్సార్ ప్రజల మనిషి. ప్రజల మధ్యే బ్రతికాడు. ఇప్పుడు జగన్ ఒక నియంత. పెద్ద పెద్ద కోటలు కట్టుకున్నాడు. ప్రజలకు కనపడరు.. ఎమ్మెల్యేలను కలవరు. మీరా రాజశేఖర్ రెడ్డి వారసులు . వైఎస్సార్ నష్టపోతున్న కంపెనీలను ప్రభుత్వ పరం చేయించారు. మీరు ఉన్న ఆస్తులను అమ్ముతున్నారు. వైఎస్సార్ పేరును చెడగొట్టింది మీరు.. ఎంతో మంది త్యాగాలు చేస్తే మీరు ముఖ్యమంత్రి అయ్యారు. నా అనుకున్న వాళ్ళను అందరినీ దూరం చేశారు. వైఎస్సార్ పాలనకు జగన్ అన్న పాలనకు నక్కకు నాగ లోకానికి ఉన్నంత తేడా ఉందని వ్యాఖ్యలు చేశారు. నేను కాంగ్రెస్ పార్టీలో చేరే ముందు సోనియా గాంధీని కలిశా. వాళ్ళు వైఎస్సార్‌పై పెట్టుకున్న ప్రేమ అభిమానాన్ని చూశా. వైఎస్సార్ ఉంటే కాంగ్రెస్‌కు ఈ పరిస్థితి వచ్చేది కాదు అన్నారు. వైఎస్సార్ కుటుంబంలో జరిగిన అన్యాయానికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు. ఇవన్నీ అర్థం చేసుకున్న తర్వాత నేను కాంగ్రెస్‌తో కలిసి పనిచేసేందుకు ఒప్పుకున్న. నాన్న నాకు నేర్పించింది ప్రజల మధ్య ఉండాలని.. ఏపీకి వెళ్ళమంటే పని చేయాలని నిర్ణయించుకున్నా. ఇక్కడ బీజేపీ చేస్తున్న తెర వెనుక రాజకీయాలను తెలుసుకున్న. ప్రజలకు జరుగుతుంది అన్యాయం కాబట్టి... నేను ఇక్కడ పని అనుకున్న. ఇది వ్యక్తిగత నిర్ణయం కానే కాదు. నా వ్యక్తిగత నిర్ణయం అయితే... 2019 లోనే నిర్ణయం తీసుకున్న. ఈ నిర్ణయంతో నేను టా÷-గ్గ÷ట్ అవుతా అని తెలుసు. నన్ను ఎటాక్ చేస్తారని తెలుసు. నా కుటుంబం నిట్ట నిలువునా చీలుతుంది అని తెలుసు.

## జనసేనకే గాజు గ్లాసు గుర్తు.. ఖరారు చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తును ఖరారు చేసింది కేంద్రం ఎన్నికల సంఘం. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ-మెయిల్ ద్వారా జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి సమాచారం అందించింది.దీంతో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు గాజు గ్లాసు గుర్తుపై పోటీ చేసేందుకు మార్గం సుగమమైంది. జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తును కేటాయించాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది కేంద్ర ఎన్నికల కమిషన్.గత పార్లమెంటు ఎన్నికల సమయంలో, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సైతం గాజు గ్లాసు గుర్తుపైనే పోటీ చేశారు జనసేన అభ్యర్థులు. అదే విధంగా ఈసారి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు పార్లమెంటు ఎన్నికల్లో కూడా గాజు గ్లాస్ గుర్తుపైనే తమ అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలుస్తారని జనసేన స్పష్టం చేసింది. ఈసీ ఉత్తర్వు కాపీలను జనసేన లీగల్ సెల్ ఛైర్మన్ సాంబశివ ప్రతాప్ బుధవారం జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు అందజేశారు. ఈసీ నిర్ణయంపై పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు సోషల్ మీడియా వేదిక ట్విట్టర్ ఎక్స్ ద్వారా ఎన్నికల సంఘం అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.





## గణతంత్రమా..రణ తంత్రమా...!



కోసిగి,జనవరి25 (విభారె న్యూస్) గాడి తప్పిన అధికార యంత్రాంగం..పార్టీ ఫిరాయింపులతో నాయకగళం..నిర్వీర్యం అవుతుంది నేటి రాజకీయం.. అందుకే మనది గణతంత్రమా..రణ తంత్రమా..!కరువైన సామ్యవాద,లౌకిక భావనలు.. కులం,మతం పేరిట మారణహోమాలు.. ఉదాహరణకు మణిపూర్ సంఘటనలు.. అందుకే మనది గణతంత్రమా. .రణతంత్రమా..!వాట్సప్,ఎక్స్ ,ఫేస్బుక్ లైక్‌ల కోసంనేటియువతరం.మహిళపై మిన్నంటుతున్న అత్యా చారం.. బడుగు బలహీన వర్గాలపై అగ్రవర్ణాల నిరంకుశం..అందుకే మనది గణతం త్రమా..గణతంత్రమా..! ప్రజల, ప్రతినిధుల మంచి పాలనే ఈ గణతం త్రం..మనిషిని మనిషిగా ప్రేమించేదినిజమైన దైవంశసంభూతం. .నారీమణులకు ఇవ్వాలి సాదర గౌరవం..సిద్ధించాలిఅంబేద్కర్ఆశయం..అప్పుడే..మన రాజ్యాంగం...చిరస్మరణీయం...

## శ్రీ వెంకటేశ్వర స్వామి గర్భాలయానికి దశావతారాలు..



విభారె న్యూస్ జనవరి 25 ఎమ్మిగనూరు.శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం గర్భాలయానికి పంచలోహాలతో దశావతారాలు చేయించాలని సంకల్పించుకున్నారు. కావున భక్తులు తమకు తోచిన తను మన ధన సహాయం చేయవలసిం దిగా కోరుతున్నాము .ఇట్లు ఆలయ కమిటీ. ఫోన్ పే నెంబర్9052510491.

## గురువారం నుండి ప్రారంభమైన శ్రీ నీలకంఠేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమములు.





విభారె న్యూస్ జనవరి 25 ఎమ్మిగనూరు.ఆర్షయ్య కాలము నుండి పుష్య మాసము నందు జరుగు పార్వతిపరమేశ్వర కళ్యాణం, మహారథోత్సవం కొరకు గురువారము సాంప్రదాయ ప్రకారంగా ఎద్దులుంటి మాచాని వంశస్థులు, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త మాచాని నాగరాజు నీల మురళీధర్ ఆధ్వర్యంలో మహారతాన్ని బయటికి తీయడం జరిగినది. ఇందులో పాల్గొన్నవారు మాచాని శివశంకర్, జగదీష్, శ్రీకాంత, హనుమేష్, హరి శేఖర్, శివ కేశవ, వెంకటేశప్ప రాజు ,మహేష్ ,అను ప్రసాద్,జగన్నాథ్,నాగరాజు చంద్రశేఖర్, సోమేష్, మాచర్లబాబు,గడిగే మోహన్,ఉపేంద్ర, సరళ సురేష్, ముత్తయిదు కొడుకులు కనికే ఈరన్న సుడిగుండు శ్రీనివాసులు సావే మల్లేష్ ఎం వెంకటేష్ వడ్డేవర్లు పైమేటి భీమన్న వెంకటేష్ ,క్రిందమేటి చిన్న భీమన్న,వడ్ల ఈరన్న సల్వాజి ఈరన్న లింగన్న, మరియు బసవన్న పూజారి నీలకంటేశ్వర స్వామి గుడి పూజారి మొదలగువారు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వజ్రాఆయుధం లాంటిదితహసీల్దార్ రుద్రగౌడ్

కోసిగి, జనవరి 25(విభారె న్యూస్ ) ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని ,దానిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోసిగి తహసీల్దార్ రుద్రగౌడ్ తెలియజేశారు. గురువారం నాడు 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన కోసిగి లోని జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ మైదానం నుండి తహశీల్దార్ రుద్రగౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థుల చే వైస్సార్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా రుద్రగౌడ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుహక్కును వినియోగించుకోవాలని, ఓటు నమోదు చేసుకోవాలని, తెలిపారు.ఓటును దుర్వినియోగం చేసుకోకుండా, నోటుకు ఓటును అమ్ముకోకుండా ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఇందులో ఎంఇఓ నాగేషప్ప జడ్పీ హైస్కూల్ హెచ్ ఎమ్ ఖలీల్ అహమ్మద్ బి ఎల్ ఓ లు రెవిన్యూ, సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## వీఆర్ కి అవుకు ఎస్సై

నంద్యాల ,అవుకు పిఎస్ లో ఎస్సై విష్ణు నారాయణ పై వేటు పడింది. అయనను విఆర్ కు పంపిస్తూ ఎస్పీ రఘువీరా రెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు. పోలీస్ స్టేషన్ లో ఉంచిన నాపరాతి కోత మిషన్ల, గల్లంతు వ్యవహారం పై ఎస్ఐ విష్ణు నారాయణ పై ఆరోపణలు వచ్చాయి. జిల్లాలో ఏడు నెలల కాల వ్యవధి లోనే ముగ్గురు ఎస్సైలు విఆర్ కు వెళ్ళడం విశేషం. తక్షణమే జిల్లా పోలీస్ కార్యాలయంలో రిపోర్ట్ చేసుకోవాలని,ఉత్తర్వ్వ లో ఆదేశించారు.

## మండపేటలో భువనేశ్వరి పర్యటన

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ ,కష్టాల్లో ఉన్నవారికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్పర్సన్ నారా భువనేశ్వరి అన్నారు. నిజం గెలవాలి అని పేరిట ఆమె డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటిస్తున్నారు. చంద్రబాబు అరెస్టు సమయంలో చనిపోయిన కుటుంబాలను పరామర్శించి వారికి మూడు లక్షల ఆర్థిక సాయం ఆమె అందించారు. కోనసీమ జిల్లాలోని గన్నవరం, అమలాపురం ,రాజోలు ,మండపేట ప్రాంతాల్లో ఆమె పర్యటిస్తున్నారు. భువనేశ్వరికి కి మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతున్నారు. పరిహారం అందుకున్న కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తమకు అండగా ఉందంటూ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం

**శ్రీకాకుళం నగరంలో భారీ ర్యాలీ పాల్గోన్న జిల్లా కలెక్టర్**

శ్రీకాకుళం ,ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లడానికి ఓటరు కారణం అని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీ కేష్ లాఠకర్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని నూతన ఓటర్లకు గుర్తుంపు కార్డులు పంపిణి చేశారు . గురువారం శ్రీకాకుళం నగరంలో 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని భారీ ర్యాలీ చేపట్టారు . ఈ ర్యాలీ నగరం లో సూర్యమహల్ జంక్షన్ నుండి ఏడు రోడ్ల కూడలి వరకు సాగింది . అనంతరం మానవహారం ఏర్పాటు చేసి ఓటర్ అవగాహనా కల్పించారు . శ్రీకాకుళం జిల్లాలో 18 ,59 ,910 మంది ఓటర్లు ఉన్నారనున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా నిజాయితిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేసారు.ఓటు హక్కు ప్రాధాన్యత పై పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు . 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేరు నమోదు చేసుకొని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు..

## కుటుంబాలను చీల్చేస్తారా.... జగన్...

తిరుపతి, జనవరి 25,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కుటుంబాన్ని చీల్చి రాజకీయాలు చేస్తున్నారంటూ... కాంగ్రెస్ పార్టీ పై ఆగ్ర హం వ్యక్తం చేశారు. తిరుపతిలో జరుగుతున్న ఓ సదస్సులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిమాట్లా డారు. ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ నీచమైన రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. గతంలో తన బాబాయి వివేకానందరెడ్డిని మంత్రిని చేసి తనపైప్రయోగించిం దన్నారు. ఇప్పుడు మళ్లీ తన కుటుంబాన్ని విడదీసే ప్రయత్నంచేస్తోందనివిమర్శించారు.

# పోయిన చోటే వెతుక్కునే పనిలో కాంగ్రెస్

విజయవాడ, జనవరి 25, ఏపీలో పూర్తిగా జీరో స్థాయికి వెళ్లిపోయిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు బలపడటానికి ఓ అవకాశం షర్మిల రూపంలో లభించింది. వైఎస్ కుటుంబంలో వచ్చిన విబేధాలో తెలంగాణలో షర్మిల సక్సెస్ అవకపోవడమో కారణం ఏదైనా.. వైఎస్ కుమార్తె రూపంలో మరోసారి కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకు రావడానికి ఓ ప్రయత్నం అయితే ప్రారంభమయింది. ఫలితాలు ఎలా ఉంటాయన్న విషయం పక్కన పెడితే.. ముందు షర్మిల పనితీరులో అంచనాలను అందుకోగలరా అన్న సంశయం చాలా మందిలో ఉంది. యూపీఏ ప్రభుత్వానికి పెద్ద అండగా ఉన్నది కూడా ఉమ్మడి ఏపీ కాంగ్రెస్ ఎంపీల బలమే. రాష్ట్ర విభజన, వైఎస్ జగన్ సొంత పార్టీ పెట్టుకుని ఆ పార్టీ శ్రేణులను తనవైపు ఆకర్షించడంలో సఫలీకృతమయ్యారు. కాంగ్రెస్‌కు బలమైన నాయకత్వం లేకపోవడంతో బలపడటం సాధ్యం కాలేదు. మధ్యలో కిరణ్ కుమార్ రెడ్డి పార్టీలో చేరిన ఆయన అసలు పార్టీ కార్యకలాపాల్లో పాలు పంచుకోలేదు. తర్వాత ఆయన కూడా బీజేపీలో చేరిపోయారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని పునర్వైభవం దిశగా నడిపించడానికి కాంగ్రెస్ హైకమాండ్ చేస్తున్న ప్రయత్నాలు ఏపీ రాజకీయాలను మరింత ఆసక్తికరంగా మారుసుతన్నాయి. విభజన అనంతరం అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ పార్టీల పాలనను చూసిన ఏపీ ప్రజలు ఆ రెండు పార్టీలు అందించిన పాలనపై అసంతృప్తితో ఉన్నారనే భావనతో కాంగ్రెస్ నాయకత్వం ఉన్నట్టు కనిపిస్తున్నది. ఏపీలో కాంగ్రెస్ తిరిగి పుంజుకునేందుకు ఇదే సరైన సమయమని భావిస్తున్న కాంగ్రెస్ హైకమాండ్ షర్మిలకు బాధ్యతలు అప్పగించింది. ఒక్కసారి జనం కాంగ్రెస్ వైపు ఆలోచన చేస్తే ఆ పార్టీ ఓటు బ్యాంకు అనూహ్యంగా పెరిగే అవకాశముందని ఆ పార్టీ నాయకత్వం ఆశతో ఉంది. ఇందుకోసం పార్టీ నాయకత్వాన్ని సంసిద్ధం చేసే వ్యూహాలకు కాంగ్రెస్ హైకమాండ్ పదును పెడుతున్నది. ఏపీలో రెండు



ప్రాంతీయ పార్టీలు టీడీపీ, వైసీపీలకు అధికారం ఇచ్చినా విభజన హామీలను, ప్రత్యేక హోదాను సాధించడంలో విఫలమయ్యాయి. బిజేపీ పదేళ్లలో ఏనాడూ ప్రత్యేక హోదా పట్టించుకోలేదు. ఇప్పుడు అదే అంశాన్ని కాంగ్రెస్ తన పునరాగమనానికి ఆయుధంగా చేసుకునే అవకాశం ఉంది. మరోసారి ప్రత్యేక హోదా నినాదంతో ఏపీలో కాంగ్రెస్ బలోపేతానికి ప్రయత్నించాలని కాంగ్రెస్ యోచిస్తున్నది ఉమ్మడి రాష్ట్ర పాలన కాలంలో కాంగ్రెస్ ఏపీ అభివృద్ధికి చేసింది చెప్పుకోవడానికి చాలనే ఉండగా.. పదేళ్లు అధికారంలో ఉన్న టీడీపీ, వైసీపీ ఏం చేశాయని ప్రశ్నిస్తూ ఎదురుదాడి సాగించే అవకాశముంది. అలాగే ఏపీకి విభజనతో తాము చేసిన నష్టం కంటే పదేళ్ల పాలనలో టీడీపీ, వైసీపీ, బీజేపీ చేసిన నష్టమే ఎక్కువనే ప్రచారాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లే యోచనలో నాయకత్వం ఉన్నట్టు తెలుస్తున్నది.చెల్లాచెదురైన నాయకత్వం, క్యాడర్‌ను తిరిగి సమీకరించి, ఎన్నికల సంగ్రామంలో ముందుకు నడిపించే జనాకర్షక నాయకత్వం కోసం ఏపీ కాంగ్రెస్ ఎదురుచూస్తున్నది. షర్మిల ఇప్పుడు వై సీపీ అధినేత, తన అన్న వైఎస్ జగన్‌ను, అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు సారథ్యంలోని టీడీపీని ఆమె ఢీకొనాల్సి ఉంటుంది. షర్మిల ఏపీ కాంగ్రెస్ సారథ్యం చేపడితే వైసీపీలోని పాత కాంగ్రెస్ వాదులు, జగన్ పోకడతో విసుగెత్తిన వారు అంతా తిరిగి కాంగ్రెస్‌లోకి వస్తారని కాంగ్రెస్ అధినాయకత్వం ఆశిస్తున్నది. అంతేగాక టీడీపీ, వైసీపీ పట్ల అసంతృప్తిగా ఉన్న నేతలు, ఓటర్లు కాంగ్రెస్ వైపు మళ్లుతారని అంచనా వేస్తున్నది. టీడీపీ, వైసీపీలో టికెట్లు దక్కని నేతలే రేపు కాంగ్రెస్ అభ్యర్థులుగా బరిలోకి దిగినా ఆశ్చర్యం చెందాల్సిన అవసరం లేదంటున్నారు.ఇప్పటికిప్పుడు ఏపీలో కాంగ్రెస్ అధికారంలోకి రాకపోయినా కనీసం 15 శాతం ఓటు బ్యాంకు పెరిగిన ఎంపీ ఎన్నికల్లో కొన్ని సీట్లు సాధించవచ్చని కాంగ్రెస్ హైకమాండ్ నమ్ముతుంది. కేంద్రంలో అధికార సాధన నేపథ్యంలో దక్షిణాదిలో ఏపీ రాష్ట్రం తమకు కీలకమని కాంగ్రెస్ విశ్వసిస్తున్నది. అందుకే ఏపీలో కొన్ని ఎంపీ స్థానాలనైనా గెలువాలనుకుంటుంది. ఇందుకు సొంతంగా జనాదరణ సాధించడంతో పాటు పొత్తుల ఎత్తులను కూడా అనుసరించేందుకు పావులు కదుపుతున్నది. ముఖ్యంగా విభజన చట్టం గడువు ముగిసిపోతుండటం.. తాము వస్తేనే విభజన హామీలు, ప్రత్యేక హోదా అమలవుతుందని చెప్పడం ద్వారా ప్రజల్లో తిరిగి పట్టు సాధించాలనేది కాంగ్రెస్ ప్రయత్నంగా కనిపిస్తున్నది. ఉమ్మడి రాష్ట్రంలోనూ తెలంగాణ కంటే ఏపీలోనే కాంగ్రెస్ బలంగా ఉండేది. ఒక్కసారి కాంగ్రెస్ నాయకత్వంపై జనంలో నమ్మకం కల్గిస్తే చాలని ఓటు బ్యాంక్ పెరుగుతుందని నమ్మకంతో ఉన్నారు.

# పార్టీలు మారిన వారికి చుక్కలే

విజయవాడ, జనవరి 25, పార్టీలు మార్చడం ఇప్పుడు చాలా మందికి ఫ్యాషన్ అయిపోయింది. తమను గెలిపించిన ప్రజల అభిమతానికి వ్యతిరేకంగా అనేక మంది అధికారంలో ఉన్న పార్టీవైపు మొగ్గు చూపుతున్నారు. ఐదేళ్లలో పెత్తనం కోసం.. లేకుంటే సంపాదన కోసం... రాజకీయ జీవితాన్నే పణంగా పెట్టుకుంటున్నారు. ఇందుకు రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్ని పార్టీల్లో ఇతే తంతు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేలుగా గెలిచి అప్పట్లో అధికార బీఆర్ఎస్ లో చేరిన వాళ్లను మళ్లీ ప్రజలు వారి ఫేస్ లను కూడా చూసేందుకు ఇష్టపడటం లేదు. దీంతో అనేక మంది ఐదేళ్ల పాటు మాజీలుగానే మిగిలిపోవాల్సి వచ్చింది. గతంలో పార్టీ మారిన వాళ్ల అడ్రస్ గల్లంతయింది. వాళ్లు ఇప్పుడు ఎక్కడున్నారో కూడా తెలియని పరిస్థి?తి. ఎవరో ఇద్దరో, ముగ్గురో తప్ప అత్యధిక శాతం మంది జెండా మార్చిన వాళ్లను మాత్రం జనం పీకి పక్కన పెట్టేశారు.ఆంధ్రప్రదేశ్ లోనూ అంతే. 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. పైగా మెజారిటీకి ఇబ్బంది ఏమీ లేదు. కానీ కేవలం అధికారం కోసం అప్పట్లో చంద్రబాబు పాలన చాలా బాగుందని పొగుడుతూ దాదాపు 23 మంది ఎమ్మెల్యేలు అప్పటి ప్రతిపక్ష వైసీపీ నుంచి జంప్ అయ్యారు. వీరిలో నలుగురు మంత్రులుగా కూడా నాడు నియమితులయ్యారు. అయితే ఆ తర్వాత మాత్రం వారిలో చాలా మంది ఫేడ్ అవుట్ అయ్యారు. పార్టీ మారిన వారిలో 2019 ఎన్నికల్లో చాలా మందికి సీటు దక్కకపోగా, దక్కిన వారిలో ఒకే ఒక్కరు మళ్లీ గెలిచారు. ఆయనే అద్దంకి నియోజకవర్గం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్. ఆయన తప్పించి 23 మంది ఎమ్మెల్యేలలో ఎవరూ మళ్లీ గెలవలేదు.అందులో ఇద్దరు మరణించారు. భూమా నాగిరెడ్డి గుండెపోటుతో మరణించగా, అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావును మావోయిస్టులు చంపేశారు. తర్వాత జరిగిన ఎన్నికల్లో వారి వారసులు కూడా గెలవలేదు. అంటే పార్టీ మారిన వాళ్లను జనం ఆదరించరన్న విషయం బాగా అర్థమయింది. అయితే గత ఎన్నికల్లో ఓటమి పాలయి ఐదేళ్ల పాటు రాజకీయంగా దూరంగా ఉన్నవారు కొందరైతే అసలు సీటు దక్కని వారు కూడా అనేక మంది ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ నుంచి వీరిలో ఎక్కువ మందికి సీటు దక్కే అవకాశాలు కూడా లేవు. అంటే పార్టీ మారి తమ రాజకీయ గొయ్యిని తావే తవ్వుకున్నట్లయిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. నియోజకవర్గాలలో కుటుంబ నేపథ్యం కలిగి, కొద్దో గొప్పో ఆర్థికంగా బలం కలిగిన నేతలు మాత్రం కొంత నిలదొక్కుకుంటున్నారు.ఇక 2019 ఎన్నికల తర్వాత వైసీపీ అధికారంలోకి వచ్చింది. టీడీపీకి గత ఎన్నికల్లో కేవలం 23 మంది ఎమ్మెల్యేలు మాత్రమే గెలిచారు. వారిలో నలుగురు పార్టీలు మారారు. వీరిలో ఒకరికి ఇప్పటికే టిక్కెట్ ను వైసీపీ అధినాయకత్వం టిక్కెట్ ను నిరాకరించింది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి గెలిచిన మద్దాలి గిరి, చీరాల నుంచి గెలిచిన కరణం బలరాం, విశాఖ దక్షిణ నియోజకవర్గం నుంచి గెలిచిన వాసుపల్లి గణేష్ కుమార్, గన్నవరం నుంచి గెలిచిన వల్లభనేని వంశీలు వైసీపీకి మద్దతుదారులుగా నిలిచారు. అయితే వీరిలో మద్దాలి గిరికి టిక్కెట్ నో చెప్పింది. మిగిలిన ముగ్గురిలో టిక్కెట్ ఇచ్చినా ఎంత మంది గెలుస్తారన్నది సందేహంగానే కనపడుతుంది. అందుకే పార్టీ మారిన నేతలకు ఇది ఒక హెచ్చరిక అని రాజకీయ విశ్లేషకులు కూడా చెబుతున్నారు. మరి జంప్ జిలానీలు జర జాగ్రత్త అంటూ హెచ్చరిస్తున్నారు.

2014లో వైసీపీ నుంచి టీడీపీలోకి...01, సుజయకృష?ణ రంగారావు - బొబ్బిలి02. అఖిలప్రియ - ఆళ్లగడ్డ03. అమర్నాథ్ రెడ్డి - పలమనేరు04. ఆదినారాయణ రెడ్డి - జమ్మలమడుగు05. జ్యోతుల నెహ్రూ - జగ్గంపేట06. వరుపుల సుబ్బారావు - ప్రత్తిపాడు07. వంతల రాజేశ్వరి - రంపచోడవరం08. గిడ్డి ఈశ్వరి - పాడేరు09. జలీల్ ఖాన్ - విజయవాడ పశ్చిమ10. ఉప్పులేటి కల్పన - పామర్రు11. పాశం సునీల్ కుమార్ - గూడూరు12. పోతుల రామారావు - కందుకూరు13. పాలపర్తి డేవిడ్ రాజు - యర్రగొండపాలెం14. అశోక్ రెడ్డి - గిద్దలూరు15. గొట్టిపాటి రవికుమార్ - అద్దంకి16. కలమట వెంకటరమణ - పాతపట్నం17. చాంద్ భాషా - కదిరి18. కోడుమూరు - మణిగాంధీ19. బుడ్డా రాజశేఖర్ రెడ్డి - శ్రీశైలం20. ఎస్వీ మోహన్ రెడ్డి - కర్నూలు21. జయరాములు - బద్వేలు22. భూమా నాగిరెడ్డి - నంద్యాల23. కిడారి సర్వేశ్వరరావు - అరకు2019 నుంచి టీడీపీ నుంచి వైసీపీలోకి01. కరణం బలరాం - చీరాల02. వల్లభనేని వంశీ - గన్నవరం03. మద్దాలి గిరి - గుంటూరు తూర్పు04 - వాసుపల్లి గణేష్ - విశాఖ పశ్చిమ


# ఏపీలో పొలిటికల్ తీన్మార్...

**27 నుంచి వరుస షెడ్యూల్స్**

విజయవాడ,జనవరి 25 ఏపీలో సార్వత్రిక ఎన్నికలకు గడువు సమీపిస్తున్న తరుణంలో ఈ నెల 27 నుంచి సీఎం జగన్ జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ నెల 27 నుంచి రా కదలిరా రెండో షెడ్యూల్ రెడీ చేసుకున్నారు టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు. నెలాఖరులో క్షేత్రస్థాయి పర్యటనలు చేయనున్నారు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్.ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలకు గడువు సమీపిస్తున్న తరుణంలో ప్రధాన పార్టీల నేతలంతా పర్యటనల షెడ్యూళ్లు ఫిక్స్ చేసుకున్నారు. వై నాట్ 175 అని టార్గెట్ పెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దానికి తగ్గట్టుగానే ప్రణాళికలు రచిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఇప్పటికే గత నెల రోజులుగా నియోజకవర్గాల వారీగా ఇన్‌ఛార్జ్‌ల మార్పులపై దృష్టి పెట్టారు. త్వరలో చివరి విడత జాబితా విడుదలపై కసరత్తు చేస్తున్నారు. మిగిలిన స్థానాల్లో కూడా ఇన్‌ఛార్జ్‌ల మార్పులు చేర్పులను ఈ నెల 27 నాటికి పూర్తి చేయాలని జగన్ భావిస్తున్నారు. మొత్తం అభ్యర్థుల ఎంపిక తర్వాత ప్రజల్లోకి వెళ్లనున్నారు సీఎం జగన్. ఇప్పటివరకూ సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెట్టిన ముఖ్యమ ంత్రి.. ఈ నెల 27 నుంచి రాజకీయ సభలు పెట్టేలా ప్రణాళిక రూపొందిం చారు.ఈ నెల 27 లోగా అభ్యర్థుల ఎంపిక పూర్తి చేసి ప్రజాక్షేత్రంలోకి వెళ్లనున్నారు వైసీపీ అధినేత జగన్. ఈ నెల 27 న ఉత్తరాంధ్ర లోని భీమిలిలో మొదటి బహిరంగ సభలో పాల్గొంటారు జగన్. మొత్తం 26 జిల్లాలకు కలిపి అయిదు చోట్ల బహిరంగ సభలు ఏర్పాటు చేస్తున్నారు. ఫిబ్రవరి 10 వ తేదీ లోగా అన్ని సభలను పూర్తి చేసేలా షెడ్యూల్ రూపొందిం చారు. ఎన్నికల ప్రక్రియలో పార్టీ కేడర్ కీలక పాత్ర పోషిస్తారు. అందుకే కేడర్ తో సమావేశాలు ఏర్పాటు చేసి వారికి ఎన్నికలపై దిశానిర్దేశం చేయను న్నారు సీఎం జగన్. పార్టీ అభ్యర్థుల మార్పు ఎందుకు చేయాల్సి వచ్చింది? ఎక్కడెక్కడ ఏ విధంగా ప్రజల్లోకి వెళ్ళాలి?వచ్చే ఎన్నికల్లో గెలుపునకు ఏం చేయాలి..కేడర్ క్రియాశీలత వంటి అంశాలపై జగన్ దిశానిర్దేశం చేయనున్నారు. ఇలా చేయడం ద్వారా కొత్తగా నియమించిన ఇంచార్జి లకు కేడర్ నుంచి మంచి సహకారం అందుతుందని భావిస్తున్నారు .ఈ నెల 27 నుంచి 3 రోజుల పాటు రా కదలిరా రెండో షెడ్యూల్ ప్రారంభం కానుంది.27, 28, 29న ఆరు నియోజకవర్గాల్లో సభలుంటాయి. 27న పీలేరు, ఉరవకొండ, 28న నెల్లూరు రూరల్, పత్తికొండ, 29న రాజమండ్రి రూరల్, పొన్నూరులో చంద్రబాబు సభలుంటాయి. అలాగే ఈ నెలాఖరు నుంచి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ క్షేత్రస్థాయి పర్యటనలుంటాయి. రోజుకి మూడు సభల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. మొత్తం 5 జోన్లుగా విభజించుకుని ప్రచారం నిర్వహించాలని నిర్ణయించారు. ఉత్తరాంధ్ర, గోదావరి, సెంట్రల్ ఆంధ్రా, రాయలసీమ జోన్ 1, రాయలసీమ జోన్ 2గా విభజించారు. ఎన్నికల కార్యక్రమాల కోసం 191 మందితో కమిటీలు ఏర్పాటు చేశారు. ప్రతి రోజు మూడేసి చొప్పున సభలలో పాల్గొంటారు పవన్. మార్చి నెలాఖరులోగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించేలా ప్రణాళికలు రూపొందించారు.అటు ఏపీపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఇప్పటికే క్షేత్రస్థాయి పర్యాటనలకు శ్రీకారం చుట్టారు. వైఎస్ షర్మిల చేపట్టిన జిల్లాల పర్యటన ఈ నెల 23 నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ప్రారంభమై..ఈ నెల 31న కడప జిల్లాలో ముగుస్తుంది. తొలిరోజున శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో షర్మిల పర్యటిం చారు. బుధవారం విశాఖ, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల్లో స్థానిక నేతలతో సంప్రదింపులు జరిపారు. గురువారం కాకినాడ, డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాలు.. 26న తూర్పు గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాలు.. 27న కృష్ణా, గుంటూరు, పల్నాడు జిల్లాలు.. 28న బాపట్ల, ప్రకాశం, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలు.. 29న తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలు.. 30న శ్రీ సత్య సాయి, అనంతపురం, కర్నూలు జిల్లాలు.. 31వ తేదీన నంద్యాల, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో షర్మిల పర్యటన కొనసాగుతుంది. ఇడుపులపాయతో షర్మిల పర్యటన ముగుస్తుంది. ఈ పర్యటనలో జిల్లాల్లో పార్టీ నేతలు, కార్యకర్తలతో సమీక్షలు నిర్వహిస్తారు షర్మిల. ఆయా జిల్లాల్లో పార్టీ పరిస్థితి ఎలా ఉంది.. పార్టీని బలోపేతం చేసేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలి అనే అంశాలపై చర్చిస్తారు.

# రోజాకు చుక్కలేనా

తిరుపతి, జనవరి 25, మంత్రి ఆర్కే రోజాకు ఈసారి ఎన్నికల్లో టిక్కెట్ దక్కే అవకాశాలు కన్పించడం లేదు. నగరి నియోజకవర్గం నుంచి రోజాను తప్పించే అవకాశాలే ఎక్కువ కనిపిస్తున్నాయి. వైసీపీ హైకమాండ్ త్వరలోనే ఈ నిర్ణయాన్ని వెలువరించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే రోజాను తప్పించి మరొక స్థానాన్ని కేటాయిస్తారా? లేదా పూర్తిగా పక్కన పెడతారా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశమైంది. రోజాకు టిక్కెట్ కేటాయించకపోవడం వెనక ఇద్దరు మంత్రులు కూడా ఉన్నారని చెబుతున్నారు. వారి ఒత్తిడితో పాటు నియోజకవర్గంలో నెలకొన్న అసంతృప్తి, సొంత క్యాడర్ నుంచి వినిపిస్తున్న ధిక్కార స్వరాలు ఆమెను



టిక్కెట్ కు దూరం చేశాయని అంటున్నారు. ఆర్కే రోజా సినీ రంగం నుంచి రాజకీయ రంగంలోకి వచ్చారు. తొలుత తెలుగుదేశం పార్టీలో ఉన్న రోజా తెలుగు మహిళ అధ్యక్షురాలిగా కూడా పనిచేశారు. ఫైర్ బ్రాండ్ లీడర్ గా టీడీపీలోనే ముద్ర పడింది. ఆ తర్వాత వైసీపీలో చేరారు. వైసీపీలో జగన్ నాయకత్వాన్ని ఆమె సమర్థిస్తూ వచ్చారు. 2004 ఎన్నికల్లో నగరి నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసినా గెలవలేదు. 2009లో రోజాకు టీడీపీ టిక్కెట్ ఇవ్వలేదు. 2014 ఎన్నికల్లో వైసీపీ టిక్కెట్ ను తెచ్చుకున్న రోజా గెలుపొందారు. దీంతో తొలిసారి ఆర్కే రోజా అసెంబ్లీలో అడుగుపెట్టారు. అయితే ఆ ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రాలేకపోయింది. మరోవైపు ప్రతిపక్షంలో ఉన్న వైసీపీలో రోజా అప్పటి ప్రభుత్వం టీడీపీపై నిప్పులు చెరిగేవారు. అసెంబ్లీ సమావేశాల్లో వీరంగం చేసేవారు. దీంతో ఆర్కే రోజాను అప్పటి ప్రభుత్వం శాసనసభ నుంచి సస్పెండ్ చేసింది. అదే రోజాకు అనుకూలంగా మారింది. 2019 ఎన్నికల్లో తిరిగి వైసీపీ నుంచి పోటీ చేసి మరోసారి గెలిచారు. అయితే జగన్ తొలి మంత్రివర్గంలో రోజాకు చోటు దక్కలేదు. ఆమెను ఏపీఐఐసీ ఛైర్మన్ గా జగన్ నియమించారు. అయితే రెండో విడత విస్తరణలో రోజాను టూరిజం శాఖ మంత్రిగా జగన్ బాధ్యతలను అప్పగించారు. అయితే నగరి నియోజకవర్గంలో రోజాకు వ్యతిరేకంగా వైసీపీలోనే కొందరు గ్రూపులు కట్టారు. వీరి వెనక మంత్రులు ఉన్నారని రోజాయే జగన్ వద్ద మొరపెట్టుకున్నారు. తాజాగా టిక్కెట్లు ఖరారు చేసే సమయంలో రోజాకు వ్యతిరేకంగా జడ్పీటీసీలు, ఎంపీటీసీలు వ్యతిరేకంగా గళం విప్పడం ప్రారంభించారు. రోజా సోదరుడు కుమారస్వామి తమ వద్ద పదవి ఇప్పిస్తారంటూ డబ్బులు తీసుకున్నారంటూ ఆరోపణలకు బహిరంగంగా దిగారు. దీని వెనక కూడా మంత్రులు ఉన్నారని రోజా అంటున్నారు. ఇటు నియోజకవర్గంలో క్యాడర్ నుంచి వినిపిస్తున్న వ్యతిరేకతతో పాటు, అటు బలమైన మంత్రి రోజాకు సీటు ఇవ్వవద్దని పట్టుపట్టడంతో రోజాకు ఈసారి టిక్కెట్ దక్కడం కష్టమేనని అంటున్నారు. మరి జగన్ చివరకు రోజా కు టిక్కెట్ ఇస్తారా? లేదా? అన్నది మాత్రం సస్పెన్స్ గానే ఉంది.

## 112 ప్లస్ 63 అంటూ ప్రచారం

విజయవాడ, జనవరి 25, ఏపీలో త్వరలో జరగనున్న అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమిగా బరిలోకి దిగుతున్నాయని తెలిసిందే. ఇదివరకే పలుమార్లు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ లు ఉమ్మడి మేనిఫెస్టో, సీట్ల పంపకాలపై భేటీ అయి చర్చలు జరిపారు. అయితే వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన సీట్ షేరింగ్ అప్ డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ 112 స్థానాల్లో బరిలోకి దిగనుండగా, పొత్తులో ఉన్న జనసేన 63 స్థానాల్లో పోటీ చేయాలని ఇరు పార్టీల అధిష్టానాలు నిర్ణయం తీసుకున్నాయని ఓ ప్రకటన వెలువడింది. కానీ అందులో నిజం లేదని టీడీపీ అధిష్టానం స్పష్టం చేసింది. తెలుగుదేశం పార్టీకి సార్వత్రిక ఎన్నికలు ఎంతో ముఖ్యమైనవి. ఈ ఎన్నికలే రాష్ట్ర ప్రజల భవిష్యత్తును నిర్ణయిస్తాయి. ప్రజల కోసం పోరాడుతున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పై ఈ నియంత ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి ఎన్నో ఇబ్బందులకు గురిచేసింది. అయినా మన నాయకుడు ఎంతో ధైర్యంతో ప్రజల కోసం పోరాడుతున్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడమే టీడీపీ ధ్యేయం. ఈ క్రమంలో పార్టీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగానే జనసేన పార్టీతో పొత్తును ప్రకటించడం జరిగింది. ప్రభుత్వం వ్యతిరేక ఓటు చీలకూడదన్న సదుద్దేశంతో పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో జనసేన పార్టీ నాయకుల కోసం ఎన్నో పోరాటాలు చేశారు. ప్రభుత్వ దుర్విధానాలపై నిరంతరం ప్రశ్నిస్తున్నారు. గతంతో పోల్చుకుంటే రాష్ట్రంలో జనసేన ఎంతో బలపడింది. కనుక పొత్తులో భాగంగా టీడీపీ 112 అసెంబ్లీ స్థానాలు, జనసేన 63 స్థానాల్లో బరిలోకి దిగాలని రెండు పార్టీల అధిష్టానాలు నిర్ణయం తీసుకున్నాయి.

## గణతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు, పోలీసుల పరేడ్ రిహార్సల్స్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపియస్.



విభారె న్యూస్ జనవరి 25 కర్నూలు (జిల్లా ప్రతినిధి). గణతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పేరడ్ మైదానంలో గణతంత్ర్య దినోత్సవ వేడుకల పరేడ్ రిహార్సల్స్ పోలీసులు నిర్వహించారు. ఈ సంధర్భంగా పరేడ్ రిహార్సల్స్ కు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపియస్ హాజరై, గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ పతాకం ఆవిష్కరణ,పరేడ్ రిహార్సల్స్,అతిధుల గ్యాలరీలు,స్టాల్స్ ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ వేడుకలకు అతిథులు, ప్రముఖులు, విద్యార్థులు హాజరవుతున్నందున అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని , వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై పోలీసు అధికారులకుపలుసూచలనుతెలియచేశారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీలు నాగరాజు,నాగబాబు, ఎఆర్ డిఎస్పీ ఇలియాజ్ భాషా,ఆర్ ఐలు ,ఆర్ ఎస్సైలు, సివిల్,ఎఆర్ , ట్రాఫిక్ పోలీసులు,స్కౌట్ విద్యార్దులు పాల్గొన్నారు.

## వైఎస్ ఆర్ సీపీ బోయాలను ఎస్టీలుగా అమలు చేయాలి. - వేల్పులగోపాల్.




విభారె న్యూస్ జనవరి 25 కోడుమూరు..ఆంధ్రప్రదేశ్ వాల్మీకి యువసేన కర్నూలు శ్రీకృష్ణదేవరాయల విగ్రహం దగ్గర రిలే నిరాహార దీక్షలో రాష్ట్ర అధ్యక్షుడు వినోద్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయిప్రసాద్ సూరన్న శేష ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయల ఎస్టీ పునరుద్ధరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిరసనగా గత ఆరు రోజుల నుండి వాల్మీకి యువసేన ఆధ్వర్యంలో వాల్మీకి బోయల రిలే నిరాహార దీక్షలు వెంటనే ప్రభుత్వం వాల్మీకిలను ఎస్టీలుగా అమలుచేయాలని లేని పక్షంలో సమ్మెను మరింత ఉధ్ధృతం చేస్తామని అన్నారు బిజెపి కోడుమూరు అసెంబ్లీ కో కన్వీనర్ వేల్పులగోపాల్ మాట్లాడుతూ దాదపుగా 60 సంవత్సరాల క్రితం ఉన్నటువంటి ఎస్టీ రిజర్వేషన్ తీసేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందని దానిని వెంటనే పిల్ల కాంగ్రెస్ వైఎస్ఆర్సిపి అమలు చేయాలని లేదంటే వాల్మీకులు మీకు తగిన గుణపాఠం నేర్పుతారని వాల్మీకులకు భారతీయ జనతా పార్టీ మా రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరి దృష్టికి అలాగే జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ దృష్టికెల్లి మా కోడుమూరు అసెంబ్లీ తరఫునుండి పూర్తి మద్దతు వాల్మీకులకు ఉంటుందని కనుక వెనువెంటనే పిల్ల కాంగ్రెస్ వైఎస్ఆర్సిపి ఎస్టీలుగా విభజించాలని బిల్లును ప్రవేశపెట్టాలని అన్నారు ఈకార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళినాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్చాల లక్ష్మణ్ నాయుడు ఉపాధ్యక్షులు కిషన్ సింగ్ తేజో రామ్ దర్గస్వామి అంజి కార్యదర్శి మస్తాన్ బి కర్నూలు రూరల్ మండల అధ్యక్షులు బేస్తఈరన్న తదితర నాయకులు పాల్గొని మద్దతు ఇవ్వడం జరిగినది.

## బీజేపీ పార్టీ కార్యాలయంలో విశ్వకర్మ యోజన అవగాహన సదస్సు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 25-. నంద్యాల పట్టణంలో భారతీయ జనతా పార్టీ నంద్యాల అసెంబ్లీ కార్యాలయంలో గురువారం అభిరుచి మధు ఆదేశాల మేరకు నరేంద్ర మోడీ గారు ప్రవేశ పెట్టినటువంటి విశ్వకర్మ యోజన లో భాగంగా కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు స్వాతి. గోస్పాడు మండల అధ్యక్షుడు మధు గోపాల్. భారతీయ జనతా పార్టీ సీనియర్ లీడర్ కొల్లి రామ సుబ్బారెడ్డి. భారతీయ జనతా పార్టీ స్టేట్ కార్యవర్గ సభ్యుడు ఎర్రమల బాలముని. తదితరులు పాల్గొన్నారు.

# జిత్తులమారి, మాటల గారడీ చంద్రబాబు మాటలు నమ్మి మోసపోవద్దు..

**ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి వరుసగా నాలుగో ఏడాది వైఎస్సార్ ఆసరా కోసిగి మండలం పొదుపు సంఘాల అక్కాచెల్లెమ్మలకు మెగా చెక్కు అందజేత.**



కోసిగి, జనవరి 25 (విభారె న్యూస్) జిత్తులమారి,మాటల మాంత్రికుడు చంద్రబాబు నాయుడు మాటలు నమ్మి మోసపోవద్దని అక్కాచెల్లెమ్మలకు ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రము కోసిగిలోనిమార్కెట్ యార్డు నందు యంపీడీఓ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన నాలుగు విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి మండల ఇంచార్జీ పి మురళీ మోహన్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ,గత చంద్రబాబు ప్రభుత్వంలో అక్కాచెల్లెమ్మలకు రుణాలు కట్టొద్దని మేమే చెల్లిస్తామని మాయ మాటలు చెప్పి,అమలు చేయని కారణంగా, మన జగనన్న ఇచ్చిన మాటకు కట్టుబడి సంపూర్ణంగా వరుసగా నాలుగో ఏడాది పొదుపు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. నేడు అందిస్తున్న 5 కోట్ల 96లక్షల రూపాయలతో కలిపి వైఎస్సార్ ఆసరా క్రింద మన మండలంకు 20 కోట్ల 4లక్షల 49 వేల రూపాయలు పొదుపు ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలుపుతూ,ఈ ఉత్సహం చూస్తుంటే మళ్ళీ 2024ల సియంగా జగన్ గెలుపొందడం ఖాయమని ఎమ్మెల్యే ధీమాను వ్యక్తం చేశారు. అ తర్వాత



మెగాచెక్కును పొదుపు సంఘాల మహిళలకు అందజేశారు. మాలపల్లి నుంచి కోసిగి వయా పల్లెపాడు రోడ్డు పనులు శుక్రవారం మొదలు పెట్టడం జరుగుతుందని,బెళగల్ రోడ్డు ప్యాచ్ వర్క్ పనులకు కూడా మొదలు పెట్టడం జరుగుతుందన్నారు. మరో పక్క పులికనుమ రిజర్వాయర్ నుంచి సాగు,త్రాగునీరు అందించే విధంగా ఇప్పటికే బుగేని చెరువును నింపడంతో ఫిల్టర్ బెడ్లు పనులు నెలరోజుల లోపు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం పొదుపు మహిళలకు ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి స్వయంగా వడ్డించారు. ఈకార్యక్రమంలో తాహాశీల్దార్ రుద్రగౌడ్,సిఐ ప్రసాద్,యస్ఐలు సతీష్ కుమార్,నరేంద్ర కుమార్ రెడ్డి,మండల,గ్రామ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు బాసటగా వైఎస్సార్ "ఆసరా" ఎమ్మెల్యే-ఎమ్మెల్సీ






విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 25-రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న వైయస్సార్ ఆసరా పథకం లక్షలాది మంది స్వయం సహయ సంఘాల మహిళలకు జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి. ఎమ్మెల్సీ ఇసాక్ బాష పేర్కొన్నారు. నంద్యాల టౌన్ హాల్ గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నంద్యాల పట్టణ మరియు మండల పరిధిలో 3645 గ్రూపులకు నాల్గో విడత 23 కోట్ల. 68 లక్షల మేగా చెక్కును ఎమ్మెల్యే. ఎమ్మెల్సీ లబ్ధిదారులకు అందజేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ ఆసరాపథకం లక్షలాది మంది స్వయం సహాయక సంఘాలమహిళల జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. త్వరలో ఎన్నికలు వస్తున్న తరుణంలో టీడీపీ చెప్పేమోసపూరిత మాటలను ఎవరూ నమ్మవద్దన్నారు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అంటే ఏమిటో చూపించిన వ్యక్తి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా మార్కపెడ చైర్మన్ పీపీ నాగిరెడ్డి. కమిషనర్ రవి చంద్రా రెడ్డి. అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ . మెప్మా ప్రాజెక్టు డైరెక్టరు నాగ శివ లీల. మెప్మా సీ ఎం ఎం. కె. విజయ భాస్కర్ రెడ్డి. రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్. రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృత రాజ్. ఏపీ ఎస్పీ డీసిఎల్ డైరెక్టర్. డాక్టర్ శశికళ రెడ్డి. మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి. ఎంపీ డీఓ సుగుణ శ్రీ వైయస్ చైర్మన్లు. ఎంపిటిసిలు. తదితరులు పాల్గొన్నారు.

## వెంచర్ లో అమ్మాయి ప్రమీల ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించండి: సిపిఐ జిల్లా నాయకుల డిమాండ్




--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 25-నంద్యాల మండలం పాండురంగాపురం వద్ద శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి వేసిన శిల్ప వెంచర్లో గత మూడు రోజుల కిందట 14 సంవత్సరాల దళిత అమ్మాయి ప్రమీల ఆత్మహత్య చేసుకోవడం వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని వెంటనే అధికారులు సమగ్ర విచారణ జరిపించి రీ పోస్టుమార్టం నిర్వహించాలని అలాగే శిల్పా చక్రపాణి రెడ్డి అనుచరులు బండి ఆత్మకూరు మండలం లింగాపురం గ్రామానికి చెందిన ముస్లిం మహిళపై అత్యాచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు డిమాండ్ చేశారు. పట్టణంలో సిపిఐ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశం లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిఎస్.బాబా ఫక్రుద్దీన్. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.ప్రతాప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ వెంటనే జిల్లా కలెక్టర్ జిల్లా పోలీస్ ఎస్పీ గారు శ్రీశైలం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి ఆధ్వర్యంలో పాండురంగాపురం వేసిన శిల్ప వెంచర్ల జరిగిన 14 సంవత్సరాల ప్రమీల అనే అమ్మాయి ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ జరిపించి. లింగాపురం గ్రామానికి చెందిన ముస్లిం మహిళపై హత్యాచార ఘటన కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేసేందుకు సంసిద్ధంగా ఉన్నామని. హెచ్చరించారు.

## ఓల్డ్ టౌన్ రూపు రేఖలు మార్చుతాం :ఎమ్మెల్యే,ఎంపీ,ఎమ్మెల్సీ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 25-నంద్యాల పట్టణంలోని 42,39 వార్డులలో 62 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణపు పనులను గురువారం ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి, పోచా బ్రాహ్మనంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మభూన్నిసా కమిషనర్ రవి చంద్రా రెడ్డి , కౌన్సిలర్స్ శిరీష, వెంకటలక్ష్మి వార్డు ఇన్చార్జులు కిరణ్ కుమార్ ,లక్ష్మీనారాయణ ప్రారంభించారు. 42 వార్డు పరిధిలోని శ్రీ జంబులా పరమేశ్వరి ఆలయం సమీపంలో ఎంపీ నిధుల నుండి 42 లక్షలలో సిసి రోడ్డు అలాగే 39 వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిధుల నుండి 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను చేపట్టడం జరిగిందని అన్నారు . 39 వ వార్డులో 4 లక్షల 80 వేల రూపాయల అదనపు నిధులను కేటాయించాలని స్థానిక కౌన్సిలర్ వెంకటలక్ష్మి కోరారు , నిధులను మంజూరు చేయించి ఆ పనిని కూడా త్వరలో పూర్తి చేసి వార్డు ప్రజలకు అంకితం చేస్తామన్నారు. నంద్యాల ఓల్డ్ టౌన్ పై ప్రత్యేక దృష్టి సారించి ఆ ప్రాంత రూపురేఖలను మార్చేందుకు కృషి చేశామని ఎంపీ, ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ మాట్లాడుతూ.. నంద్యాల పట్టణంలోని ఓల్డ్ టౌన్ రూపురేఖలను మారుస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు మరింత చేరువ అవుతామన్నారు. పట్టణంలోని అన్ని వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి , జే సి ఎస్ కన్వీనర్ దాల్మిల్అమీర్ ,కౌన్సిలర్స్ సాదిక్ భాషా కృష్ణమోహన్ ,దేశం సుధాకర్ రెడ్డి, వైసీపీ నాయకులు జయ ప్రకాష్, మధు, ఆసిఫ్, రఫీ , నరసింహ , హరినాథ్ బాబు, ఫైరోజ్, సౌదీ భాష, వెంకట్, దాదా కలందర్ , నాగరాజు ,సుబ్రహ్మణ్యం, వార్డ్ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## షర్మిల గురించి మాట్లాడే అర్హత సజ్జలకు లేదు

**ఏపీ సీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 25-ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రథసారథి పిసిసి అధ్యక్షురాలు షర్మిల గారి గురించి గురువారం సజ్జల మాట్లాడిన మాటలు చూస్తే ఆయనకు ఆయన పార్టీకి ఎంత అమాయకత్వంలో ఉన్నారో అర్థం అయిపోతుందని కాంగ్రెస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు పేర్కొన్నారు . ఆయన గురువారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ షర్మిలమ్మ అడిగిన మాటలకు సమాధానం చెప్పలేక మేము సమాధానం చెప్పము అని అనటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. షర్మిలమ్మ అడిగిన ప్రశ్నలకు సజ్జల దగ్గర జగన్ పార్టీ దగ్గర సమాధానం లేకపోవడంతో ప్రజలు కూడా ప్రశ్నిస్తున్నారు. వీటిని అడిగినందుకు షర్మిలమ్మ మీద ముక్కుమ్మడికి దాడికి జగన్ తొత్తులందరూ మాట్లాడడం సిగ్గుచేటుగా ఉందన్నారు. రాజధాని ఎందుకు నిర్మించలేకపోయారో సమాధానం చెప్పవలసిన అవసరం మీకు లేదా సజ్జల మూడు రాజధానులు అని చెప్పి మూడుముక్కలాటలాడుతున్న మీ గురించి ప్రజలకు తెలియదనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్న సందర్భంగా 2019 ఎలక్షన్ల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామని చెప్పిన మీరు ప్రధాని నరేంద్ర మోడీ దగ్గర మీ మెడలు వంచి కాళ్లకు నమస్కారం చేస్తున్నారన్నారు . ప్రత్యేక హోదా ఊసే ఏత్తని మీకు ఈరోజు షర్మిలమ్మ గురించి మాట్లాడే అర్హత మీకు లేదన్నారు . ఇంకొకసారి నోరెత్తి షర్మిల గురించి మాట్లాడితే ఇక్కడ ఎవరు భయపడే వారు లేరని డాక్టర్ చింతల మోహన్ రావు అన్నారు.

## పౌర్ణమి సందర్భంగా ఘనంగా జరిగిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం..



విభారె న్యూస్ జనవరి 25 కర్నూలు (జిల్లా ప్రతినిధి)25-01-2024,గురువారం పౌర్ణమి సందర్భంగా శ్రీ సూర్య నారాయణ దేవాలయం లో శ్రీ రమా సహిత శ్రీ సత్య నారాయణ స్వామి వ్రతం అత్యంత వైభవంగా జరిగింది..భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు..

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190